క్లుప్తంగా

నారాయణ స్కూల్ ఎదుట ధర్నా



పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

హిందూపురం టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలి పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల ఎదుట వారు నిరసన తెలిపారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఈ సంవత్సరం ఏకంగా రూ.10 వేల మొత్తంలో ఫీజులు పెంచి తల్లితండ్రులపైన భారాలు మోపుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాల నిర్వాహకులపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నందీష, నాయకులు నాగేంద్ర, మహేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు గోరంట్లలో 'కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్'

గోరంట్ల: మండల కేంద్రంలోని నాల్గవ వార్డులో గురువారం కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీరనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ మేదరశంకర సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీతకు సన్మానం



హెబ్సీబాగ్రేస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పరిగి: మండలంలోని కోనాపురంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన ఉపాధ్యాయురాలు హెబ్సిబాగ్రేస్‌ను బుధవారం స్థానిక పాఠశాలలో సన్మానించారు. ఇటీవల ఒకే సమయంలో 1046 మంది కీబోర్డు ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ఇన్‌స్టాలో కేవలం గంటలోనే అప్‌లోడ్ చేసి రికార్డు సృష్టించారు. పాఠశాలలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ అందిస్తున్న డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగం

హిందూపురం టౌన్: హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు బుధవారం పట్టణంలోని ఈడీ ప్యాలెస్‌లో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్‌ను అందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఫైరోజాబేగం, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 134 మంది హజ్ యాత్రికులకు వ్యాక్సిన్‌ను అందించారు. వారు మాట్లాడుతూ వాతావరణ మార్పులవల్ల యాత్రికులు ఇబ్బందిపడకుండా నిబంధనల మేరకు యాత్రకులకు వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు చెప్పారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



గోవిందరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఈరలక్కప్ప

మడకశిరరూరల్: మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవిందరెడ్డి మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, సర్పంచ్ అంజినమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు బాబిరెడ్డి, యాదవ, వక్కలిగ సంఘం నాయకులు నాగేంద్ర, నర్సేగౌడ్ తదితరులతో కలిసి స్వగ్రామానికి వెళ్లి గోవిందరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



591 మార్కులు సాధించిన రక్షితతో తల్లిదండ్రులు ఆనంద్, అనిత



రక్షితరెడ్డి (589)



స్పందన (587)



షమిత్ (589)



లాస్య (588)



గీతా సాహితి (581)



ధారిక (582)



వెన్నెల (580)



పల్లవి (578)

హిందూపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో హిందూపురం పట్టణ, మండల వ్యాప్తంగా 74.52 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గంగప్ప తెలిపారు. హిందూపురం పురపాలక సంఘంలో నాలుగు పాఠశాలల్లో అజీజియా ఉర్దూ పాఠశాల 63 శాతం ఉత్తీర్ణత సాధించగా, హస్నా ముబారక్ 536 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించారు. నేతాజీ పాఠశాలలో గత సంవత్సరం కంటే తక్కువ శాతం ఫలితాలు వచ్చాయి. 33 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది. ఈ పాఠశాలలో చదివిన మధులత 449 మార్కులు సాధించింది. మలుగూరు జిల్లా పరిషత్ పాఠశాల 78 శాతం, మలగూరు, సాంఘిక సంక్షేమ పాఠశాల 89 శాతం, కె. బసవనహళ్లి జిల్లా పరిషత్ పాఠశాల 29 శాతం, పూలకుంట జిల్లా పరిషత్ పాఠశాల 75 శాతం సాధించాయి. సీపీఐ కాలనీలోని బాలికల సాంఘిక సంక్షమ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. కేజీబీవీ హిందూపురం 97 శాతం, బాలుర ఏపీఎస్ డబ్ల్యూఆర్ 89 శాతం ఫలితాలు వచ్చాయి.

లేపాక్షి టాపర్‌గా రైతు బిడ్డ

లేపాక్షి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని శిరివరం గ్రామానికి చెందిన రైతు బిడ్డ సి.రక్షిత అనే విద్యార్థిని 591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. శిరివరం గ్రామానికి చెందిన ఆనంద్, అనితలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే వీరికి ఇద్దరు కుమార్తెలు అందులో పెద్ద కుమార్తె రక్షిత కష్టపడి చదివి మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించింది. ఎంఈఓ నాగరాజుతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అంబేడ్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థి యస్.తరుణనాయక్ 582 మార్కులు, లయోలా పాఠశాల విద్యార్థి 577 మార్కులు, ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థి సతీష్‌కుమార్ 570 మార్కులు సాధించారు. వీరితో పాటు మరో ఏడుగురు 500 పైగా మార్కులు సాధించారని ఎంఈఓ నాగరాజు తెలిపారు. అయితే ఎంజేపీఏపీ పాఠశాలలో 97.4 శాతం, అంబేడ్కర్ గురుకుల విద్యాలయం 97.44, కస్తూర్బా బాలికల విద్యాలయం 95, లయోలా పాఠశాల 87 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

'పది' ఫలితాల్లో చతికిలపడిన చిలమత్తూరు

చిలమత్తూరు: పది పరీక్షల ఫలితాల్లో చిలమత్తూరు మండలం చతికిలపడింది. గతేడాది 72 శాతం ఉన్న ఉత్తీర్ణత శాతం 57 శాతానికి పడిపోయింది. మండలంలో మొత్తం 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా, వీటిలో ఒక్కటి ప్రైవేటు పాఠశాల ఉంది. ఈ ఏడాది 521 మంది పరీక్షలు రాయగా 311 మంది ఉత్తీర్ణత సాధించారు.చిలమత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరీ దారుణంగా 36 శాతం ఉత్తీర్ణతకు పడిపోవడంపై సర్వత్రా విమర్శలొస్తున్నాయి. ఎస్ఎస్‌వైవీఎస్ పాఠశాల విద్యార్థిని రక్షితరెడ్డి 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. టేకులోడు గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ఆర్. స్పందన 587 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది.

ప్రైవేటు విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్: పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల అధ్యక్షుడు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. ఈ ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు వెన్నెల 580, కావ్య శ్రీ 573, బ్రింద 572, ప్రణమ్య వజ్రం 570, యషశ్వణి 570తో పాటు 23 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారన్నారు.

ఎల్ఆర్‌జీ విద్యార్థుల ప్రతిభ

కిరికెరలోని ఎల్ఆర్‌జీ విద్యాలయం విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కార్యదర్శి బాలసుందరం, హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. ధారిక 582 మార్కులు, గీతా సాహితీ 581, వైశాలి 579 మార్కులు సాధించారన్నారు. 138 మందికిగాను 127 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

దీప్తి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

పట్టణంలో దీప్తి పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభకనబరిచినట్లు పాఠశాల అధ్యక్షుడు అబ్రహం కుట్టిఅంకల్ తెలిపారు. షమిత్ 589, లాస్య 588, చరణ్ 584, మీనాక్షి 582, ఓష్మిత శ్రీ, చరణ్ తేజ్‌లు 578 మార్కులు సాధించారన్నారు.

ఏపీఆర్ఎస్ విద్యార్థుల సత్తా



హేమామృత (595)



లక్ష్మీనరసింహా రెడ్డి (594)



విశ్వకిరణ్ (594)



గగనేశ్వరి (590)



తేజశ్విని (587)



వందన (580)



భవ్యశ్రీ (575)

పరిగి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల కొడిగెనహళ్లి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలలో చదివిన డీ ఆఫ్రీద్, ఎస్ అహ్మద్ హుస్సేన్‌లకు 600 మార్కులకు గానూ 595 మార్కులు సాధించారు. అలాగే కె లక్ష్మీనరసింహారెడ్డి, విశ్వకిరణ్ 594 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు తెలిపారు. కె అశోక్‌కు 593, ఎన్ సుశాంత్‌కు 592, నందకిషోర్‌కు 591, ఏ హేమంత్‌కుమార్, చరణ్‌తేజకు 590 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ సాధించారన్నారు. కాగా పాఠశాలలో మొత్తం 84 మంది విద్యార్థులకు గానూ 83 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. మండలంలో మొత్తం 619 మంది విద్యార్థులకుగానూ 443 మంది పాసయ్యారు. సేవామందిరంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది.

సోమందేపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న హేమామృత 595 మార్కులు వచ్చాయని ఆ స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. అలాగే క్రీస్తుజ్యోతి పాఠశాలకు చెందిన లోహిత గౌడ్ 589, చాలాకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిని ప్రశాంత్‌కు 575 మార్కులు వచ్చాయి. మండల వ్యాప్తంగా 75 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఆంజినేయులు నాయక్ తెలిపారు.

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల మెరుగైన ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ-2 సుధాకర్ తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ దర్గాపేట 19 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించారు. బేల్దారి కూతురు ముస్కాన్ 523 మార్కులు సాధించిందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 67 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 112 మందికి 76 మంది , ట్రైబల్ స్కూల్‌లో 23 మందికి 19 మంది పాసయ్యారన్నారు. పట్టణంలోని గ్లోబల్‌జెన్ స్కూల్‌కు చెందిన తనుశ్రీ 593 మార్కులు సాధించింది. సాయి ప్రణీత 591 సాధించింది. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బీబీ అమీనా 585 మార్కులు సాధించింది.

రొద్దం: పది ఫలితాల్లో మండల వ్యాప్తంగా 68 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఎంజేపీ పాఠశాలలో 70 మంది విద్యార్థులకు 56 మంది విద్యార్థులు పదిలో ఉత్తీర్ణత సాధించారన్నారు.



పెనుకొండ: ముస్కాన్‌కు స్వీటు తినిపిస్తున్న తండ్రి బాషా

శ్రీటీచ్ స్కూల్‌కు చెందిన తేజశ్విని 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. వందన 580, రోహిత్‌గౌడ్ 572 మార్కులు సాధించినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ తిమ్మారెడ్డి తెలిపారు.

గోరంట్ల: పదో తరగతి ఫలితాల్లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గగనేశ్వరీ 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అలాగే అదే పాఠశాలకు చెందిన పల్లవి 585, చందన 585 మార్కులు సాధించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కర్ణ హేమంత్‌కుమార్, విష్ణువర్ధన్ 589 మార్కులు సాధించిన పాఠశాల టాపర్లుగా నిలిచారు. మండల వ్యాప్తంగా 19 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన 1065 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 827 మంది విద్యార్థులు పాసైనట్లు మండల విద్యాశాఖ అధికారి జాన్‌రెడ్డప్ప తెలిపారు.

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన మౌనశ్రీ , ఎం జాన్విరాయల్ 569 మార్కులు సాధించారు. మావటూరు జెడ్పీ హైస్కూల్ చెందిన కె.గురుచరణ్ 561 మార్కులు సాధించారు. వెంకటగిరిపాళ్యం జెడ్పీ హైస్కూల్‌కి చెందిన నిఖిత 571 మార్కులు సాధించారు. రాంపురం జెడ్పీ హై స్కూల్ చెందిన మహమ్మద్ మెహర్ 578 మార్కులు సాధించినట్లు ఎంఈఓ సుధాకర్ తెలిపారు.

మడకశిరలో తగ్గిన ఉత్తీర్ణత శాతం



రొళ్ల: 587 మార్కులు సాధించిన లహరిని సన్మానిస్తున్న టీచర్లు



అక్షిత (586)



వి చందన (586)



కీర్తన (584)



వి.భానుప్రసాద్ (582)



ఎస్.అమూల్య (581)



నేహారెడ్డి (581)



తేజస్విని (579)

మడకశిర: పట్టణంలోని వివిధ పాఠశాలల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది టెన్త్ ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఆశించిన స్థాయిలో టెన్త్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 87 మంది పరీక్షలు రాయగా 57 మంది విద్యార్థులు పాసైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలకు చెందిన తేజస్విని 579, నవిత 531 మార్కులు సాధించారు. మడకశిరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 మందికి 17 మంది మాత్రమే పాసయ్యారు. చరణ్ 402, ఫణికుమార్ 378 మార్కులు సాధించారు. పట్టణంలోని మాతా పాఠశాలలో 25 మంది పరీక్షలు రాయగా 20 మంది పాసయ్యారు. సిద్ధార్థ పాఠశాలలో 28 మంది పరీక్షలు రాయగా 16 మంది పాసయ్యారు. సరస్వతీ విద్యామందిరంలో 12 మంది పరీక్షలు రాయగా 8 మంది పాసైనట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు.

అమరాపురం: పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా హాలుకూరు సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థిని జి.అక్షిత 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలచింది. అలాగే శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని ఈ. కీర్తన 584 మార్కులు, బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్‌కుమార్ 579 మార్కులు సాధించారు. అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది పరీక్షలు రాయగా 63 మంది పాసయ్యారు. ఏపీ మోడల్ పాఠశాలలో 85 మందికి 78, కేజీబీవీలో 37 మందికి 34 మంది, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 77 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 616 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 467 మంది ఉత్తీర్ణత సాధించారు. 67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి -2 వెంకట రమణ నాయక్ తెలిపారు.

రొళ్ల: మండలంలో వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అలుపనపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎం.లహరి 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో గురుకుల పాఠశాల చెందిన వి.భానుప్రసాద్ (582), తృతీయ స్థానంలో లక్ష్మీవిద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఎస్.అమూల్య (581) మార్కులు సాధించింది. మొత్తం 8 ఉన్నత పాఠశాల, ఒక కేజీబీవీ, ఒక గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు రెండు ప్రైవేట్ పాఠశాలలు కలిపి 381 మంది పరీక్షలకు హాజరు కాగ అందులో 274 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఆమిదాలగొంది ఉన్నత పాఠశాలలో టెన్త్‌లో 81 మంది విద్యార్థులకు 27 మంది విద్యార్థులు పాసయ్యారు. ఏఆర్ రొప్పం పాఠశాలలో 75 శాతం, బుళ్ళసముద్రం పాఠశాలలో 81 శాతం, చెందకచెర్లు పాఠశాలలో 86 శాతం, గౌడనహళ్లి పాఠశాలలో 47 శాతం, హరేసముద్రం పాఠశాలలో 43 శాతం, కల్లుమర్రి పాఠశాలలో 44శాతం, గుండుమల పాఠశాలలో 53 శాతం, మణూరు, నీలకంఠాపురం పాఠశాలల్లో 51శాతం, పాపసానిపల్లి పాఠశాలలో 73 శాతం, రేకులకుంట పాఠశాలలో 54 శాతం, సిద్ధగిరి పాఠశాలలో 50 శాతం, వైబీహళ్ళి పాఠశాలలో 63శాతం, కేజీబీవీ పాఠశాలలో 70 శాతం, గురుకుల పాఠశాలలో 91 శాతం చొప్పున విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 57.91 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అగళి: మండల వ్యాప్తంగా 334 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకాగా 236 మంది ఉత్తీర్ణులయ్యారు. 71 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి. చందన 586 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే నేహారెడ్డి 581, విశ్వనాథ్ 569 మార్కులు సాధించారు.

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



హిందూపురం: టెరరిస్టుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న హిందూ సంఘాల నాయకులు



పెనుకొండ: కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న విశ్వ హిందూ పరిషత్ సభ్యులు



రొద్దంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో కాగడాల ర్యాలీను నిర్వహించారు. చిన్నమార్కెట్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు కాగడాలతో ర్యాలీ చేపట్టి, టెరరిస్టుల దిష్టిబొమ్మను దహనం చేశారు.

పెనుకొండ రూరల్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలోని ఉరివాకిలి ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రధాన రహదారుల మీదగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి మృతులకు నివాళులర్పించారు.

పావగడ: జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులను దారుణంగా కాల్చి చంపిన ముష్కరులను మట్టుబెట్టాలని స్థానిక శ్రీ రామసేన జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక తాలూకా కార్యాలయం ఎదుట బుధవారం శ్రీరామసేన నాయకులు నిరసన తెలిపారు.

రొద్దం: జమ్మూకశ్మీర్‌తో ఉగ్రదాడిని నిరసనిస్తూ బుధవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 27 మందిని చంపడం అత్యంత దారుణమన్నారు.

న్యాయం తప్పక గెలుస్తుంది

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్



కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ రూరల్: మండలంలోని శెట్టిపల్లిలో కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ లీడర్స్ కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గడప గడపకూ వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సాధక బాధలను తెలుసుకున్నారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం వందకు వంద శాతం, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కతుందన్నారు. అన్యాయంపై న్యాయం తప్పక గెలుస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు బోయ నరసింహులు, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ శ్యామలబాయి, ఎంపీటీసీ జ్యోతి బాయి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వైశాలి జయశంకర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సాయిరాంనాయక్, అశ్వర్థరెడ్డి, రామ్మోహన్, తులసీ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

మండలంలోని శెట్టిపల్లిలో నూతనంగా వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీని మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అశ్వర్థనారాయణమ్మ, బూత్ కమిటీ అధ్యక్షుడిగా అశ్వర్థ నారాయణరెడ్డిని నియమించారు. అలాగే బీసీసెల్ అధ్యక్షుడిగా వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడి నరసింహులు, మైనార్టీ అధ్యక్షుడి సిద్ధయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా రఘునాథ్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడిగా నాగారాజు, యూత్ విభాగం అధ్యక్షుడిగా హరినాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు అల్లా బకాష్, ప్రచార కమిటీ అధ్యక్షుడిగా రామాంజినాయక్, ఎస్టీ సెల్‌కు అశోక్, క్రిస్టియన్ సెల్‌కు తులసీ రామ్‌ను ఎంపిక చేశారు.



ఉష్ణోగ్రత సమాచారం

హిందూపురం	38.0
పెనుకొండ	41.0
మడకశిర	38.0

ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ



ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ రూరల్: కియా సీఎస్ఆర్ నిధులతో మంత్రి సవిత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని అమ్మవారిపల్లిలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకర్లు, మోడల్ అంగన్వాడీ భవన నిర్మాణానికి మంత్రి సవిత చేతుల మీదుగా బుధవారం భూమి పూజ చేశారు.

వ్యాయామం ఎంతో అవసరం

పెనుకొండ: ప్రజారోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళీశాఖ మాత్యులు సవిత పేర్కొన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాలలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మంత్రి బుధవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. త్వరలో మరికొన్ని చోట్ల ఇలాంటి జిమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

మహారాష్ట్ర బయలుదేరిన క్రీడాకారులు

హిందూపురం టౌన్: మహారాష్ట్ర రాష్ట్రంలోని కొల్హాపూర్‌లో ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే జాతీయ స్థాయి అండర్-14 బాల, బాలికల ఫుట్‌బాల్ జట్లు హిందూపురం నుంచి బుధవారం బయలుదేరి వెళ్లాయి. ఈ సందర్భంగా స్థానిక ఎంజీఎం పాఠశాలలో కిట్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ పాల్గొని ఫుట్‌బాల్ జట్లకు అభినందనలు తెలిపారు. ఎంజీఎం హైస్కూల్ హెచ్ఎం సామ్రాజ్యం, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ మొరార్జీ యాదవ్, పుట్టపర్తి సీఐ సురేష్, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ

గుడిబండ: మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత గ్రామంలో గ్రామసభను నిర్వహించి రసాయనిక ఎరువులు వాడకం వల్ల కలిగే నష్టం, సేంద్రియ ఎరువుల వల్ల కలిగే లాభాలను వివరించారు.

రాగి మద్దతు ధర రూ.4,290

చిలమత్తూరు: రాగి పంటకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.4,290 మద్దతు ధర ప్రకటించింది. మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ 2024-25లో రాగి పండించి పంట నమోదు చేసుకున్న రైతుల నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు పంట కొనుగోలు చేస్తామన్నారు.

భూమిని కాపాడుకోవాలి

పావగడ: మనం నడిచే భూమిని పచ్చదనంతో నింపి వానలు కురిసేలా చేసి పంటలను పండించి పరిసరాలను రక్షించే దిశగా మన భూమిని మనం సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జేఎంఎఫ్‌సీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మాదేశ్ సూచించారు. పట్టణంలోని తుమకూరు రోడ్డు వద్ద ఉన్న సాలు మరద తిమ్మక్క ఉద్యానవనంలో బుధవారం నిర్వహించిన విశ్వ భూమి పరిరక్షణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు వి మాదేశ్, బి ప్రియాంక మొక్కలు నాటారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి

రొళ్ల: పంటల సాగులో రైతులు సేంద్రియ ఎరువులు వేసుకుని అధిక దిగుబడి సాధించాలని ఏపీసీఎన్ఎఫ్ అధికారులు సూచించారు. బుధవారం మండల పరిధిలోని రొళ్ల, హులికుంట, హొట్టేబెట్ట పంచాయతీ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ క్యాంపైనింగ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.

కర్ణాటక మద్యం పట్టివేత

హిందూపురం టౌన్: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ చోట్ల దాడులు నిర్వహించి 288 ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. పట్టణంలోని మేళాపురం క్రాస్ వద్ద విశ్వనాథ్ అనే వ్యక్తి వద్ద నుంచి 192 ప్యాకెట్లు, వేపమానుగేటు వద్ద అప్పలకుంటకు చెందిన హరి నుంచి 96 ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. వారిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

పావగడ: తాలూకాలోని బల్లేనహళ్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ యువకుల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూజలు చేసి పూజలు చేశారు. అనంతరం అంబేడ్కర్ చిత్ర పటాన్ని గ్రామంలో ఘనంగా ఊరేగించారు. మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులు మోశారు.

26న మండల మీట్

అమరాపురం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 26న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రామరావు తెలిపారు.

అడవులను కాపాడండి

పెనుకొండ: రాయలసీమలో విపరీతంగా అడవులను తగలపెట్టడంపై తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ రాజ్‌గోపాల్ రాష్ట్ర ఫారెస్టు అధికారులకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు జే. ప్రతాపరెడ్డి అడవులను కాపాడాలని ప్రధాని మోదీతో సహా కేంద్ర, రాష్ట్ర ప్రధాన మంత్రులు, అధికారులకు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో స్పందించిన రాజ్‌గోపాల్ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అడవులు, కొండ గుట్టలు ఎక్కడా అగ్ని ప్రమాదానికి గురి కాకుండా చూడాలన్నారు.